# నిమజ్జనానికి.. సర్వం సిద్ధం

**- వినాయక ఘాట్‌ను పరిశీలించిన నగర మేయర్ బి వై రామయ్య**



**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
నగర గణేశులకు ఘన వీడ్కోలు పలికేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని నగర మేయర్ బి వై రామయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక వినాయక ఘాట్‌ను నగర మేయర్, వైయస్ ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి పరిశీలించారు, ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ మహానగరం తరువాత అత్యంత భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకుంటూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచేనగరం కర్నూలు అన్నారు. వినాయకచవితి పండుగ అనంతరం 9 రోజులకు నిమజ్జనం నిర్వహించడం నగరంలో అనవాయితీ అని ఆదివారం నగర గణేశుల నిమజ్జనానికి ఎటువంటి లోటుపాట్లకు అస్కారం లేకుండా రూ.40 లక్షలలో అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రధాన కూడళ్ళల్లో నీటి సరఫరా, సిసి కెమెరాలు, రహదారుల్లో విద్యుత్ దీపాలు, మైకులు, షామియానాలు, కంట్రోల్ రూంలు వంటివి ఏర్పాటు చేశామని ఇక గణేష్‌ల నిమజ్జనం కోసం 6 ఘాట్‌లకు 6 క్రేయిన్లు, అదనంగా మరో రెండు క్రేయిన్లు అందుబాటులో ఉంటాయన్నారు. నీళ్ళల్లో ఏదైనా ప్రమాదం సంభవించిన ముందు జాగ్రత్తగా గజ ఈతగాళ్లు ఉంటారన్నారు. 370 మంది నగర పాలక సిబ్బంది నిమజ్జనం పూర్తి అయ్యేవరకు విధులు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సిత్రా సత్యనారాయణమ్మ, ఎం విక్రసింహారెడ్డి, యూనుష్‌బాష, జుబేర్, సంఘాల సుదర్శన రెడ్డి, ఎంహెచ్‌ఓ విశ్వేశ్వర్‌రెడ్డి, ఏసీపీ రంగస్వామి, డిఈఈ నరేష్, ఏఈలు జనార్ధన్, బాను తదితరులు పాల్గొన్నారు.


# కర్నూలు । నంద్యాల వార్త

14 సెప్టెంబర్ , 2024 శనివారం పేజీలు 4


## వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డ్సుజాబితాలో శ్రీశైలదేవస్థానం

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్13, ప్రభాతవార్త**
లండన్ వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డ్సు జాబితాలో శ్రీశైలదేవస్థానంకు స్థానం కల్పించబడింది. ఈ మేరకు శుక్రవారంనాడు ఆ సంస్థ దక్షిణబారత ప్రాంతీయ విభాగపు సంయుక్త కార్యదర్శి డా. ఉల్లాజి ఇలియాజర్ సంబందిత ధృవీకరణ పత్రాన్ని దేవస్థానానికి అందజేసారు. ఈ ధృవీకరణపత్రం కార్యక్రమానికి స్థానికి శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విశిష్ట అతిధిగా హజరైయ్యారు. కాగా శ్రీశైలక్షేత్ర ఆధ్యాత్మిక ప్రపాముఖ్యత, ప్రధానాలయ విస్తీరణం, ప్రధానాలయం చుట్టు గల అరుదైన శిల్పాప్రాకారం, క్షేత్రంలోని ప్రాచీన కట్టడాలు మొదలైన అంశాల ఆధారంగా శ్రీశైల ఆలయాన్ని వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డ్సు జాబితాలో చేర్చినట్లుగా ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. పరిపాలన కార్యలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ ధృవీకరణపత్ర అందజేత కార్యక్రమములో ముందుగా జ్యోతిప్రజ్వలన చేయడం జరిగింది. కార్యక్రమానికి అతిదిగా హజరైన శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లడుతూ వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీశైలక్షేత్రానికి చోటు లబించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. అదే విధంగా ఈఓ డి. పెద్దిరాజు మాట్లడుతూ శ్రీశైలక్షేత్ర ప్రత్యేకతలను వివరించారు. ఈక్షేత్రం భూమండలానికి నాభిస్థానంగా పేరొందిందన్నారు. సంయుక్త కార్యదర్శి డా. ఉల్లాజి ఇలియాజర్ మాట్లాడుతూ క్షేత్రంలో ముడిపడిఉన్న ఆరుదైన అంశాలు మొదలైనవాటి కారణంగా శ్రీశైలాలయాన్ని వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డ్సు జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు దేవస్థానం యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పంటలు నష్టపోయిన రైతులకు.. ప్రణాళిక సిద్ధం...!

**: ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో రూ.8,32,03,600కోట్ల నష్టం**
**: ప్రభుత్వానికి జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు అందించేందుకు వ్యవసాయశాఖ**
**: డివిజన్‌లో నష్టపోయిన రైతన్నలకు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూపులు**
**: ఉన్నతాధికారుల ఆదేశాలు వస్తే వెంటనే అమలు చేస్తాం**






**ఆత్మకూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలతో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ముంచెత్తిన వరదల ప్రభావానికి ఖరీఫ్ సిజన్‌లో రైతన్నలు సాగు చేసిన పంట పొలాలు భారీ ఎత్తున్న నష్టం వాటిలిన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు గుర్తించారు. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం పరిధిలో వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో అధికారులు అంచనాలు ఎంతవేశారు. ఎంత మంది రైతులు వర్షాలకు తమ పంటలు నష్టపోయారనే వివరాలపై పాఠకులకు ప్రత్యేక కథనం... వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో మొక్కజోన్న సాగు చేసిన రైతులు 9,373మంది, వరి సాగు చేసిన రైతులు 06, పత్తి రైతులు 17, సోయాబిన్ రైతులు 22 మంది పంటలు సాగు చేశారు. మొత్తం వర్షాలకు నష్టపోయిన రైతులు 9,418మంది గుర్తించిన ్నట్లు అంచనాలు వేశారు. 16,177 ఎకరాలలో మొక్కజోన్న, 13 ఎకరాలలో వరి, 27 ఎకరాలలో పత్తి, 25 ఎకరాలలో సోయాబిన్ వేశారు. వర్షాలకు నష్టపోయిన రైతులకు మొక్కజోన్న ఎకరాకు రూ.5వేలు, వరి ఎకరాకు రూ.6,800లు, పత్తికి ఎకరాకు రూ.6,800, సోయచిక్కుడు రూ.4వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించే విదంగా రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా వ్యవసాయశాఖ అధికారులకు నివేదికలు పంపించారు. మొత్తం డివిజన్‌లో నష్టపోయిన రైతుల పంటల సాగుకు రూ.8,32,03,600ల కోట్లు ప్రణాళిక సిద్ధం చేసిన్నట్లు సమాచారం. రైతన్నలు సాగు చేసిన పంటలను పకృతి కన్నెర చేయడంతో వాగులు, వంకలు ఉప్పొంగి రైతుల పంట పొలాలకు భారీ ఎత్తున్న నష్టం వాటిలిన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు అంచనాలు వేశారు. త్వరలోనే ప్రభుత్వ ఆదేశాలు వస్తే వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించే విదంగా వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు సమాచారం.




**ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ సహాయ సంచాలకులు ఆంజనేయ మాట్లాడుతూ...** వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు రాష్ట్ర జిల్లా వ్యవసాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. త్వరలోనే ఈ నివేదికలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే విదంగా వ్యవసాయశాఖ పనిచేస్తుందని వివరించారు. ఈ నెల 18వతేది లోపు వ్యవసాయశాఖలో నష్టపోయిన రైతుల అంచనాల వివరాలను పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేసి నష్టపోయిన రైతులకు న్యాయం చేసే విదంగా ముందుకు వెళ్తామని ప్రభావార్తతో పేర్కొన్నారు.

**మండల వ్యవసాయశాఖ అధికారి విష్ణువర్ధన రెడ్డి మాట్లాడుతూ...** వ్యవసాయశాఖ డివిజన్ అధికారి ఆదేశాల మేరకు మండలంలో భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే విదంగా వ్యవసాయశాఖ సిబ్బందితో కలసి పంట పొలాలలో పర్యవేక్షణ చేస్తున్నామని మండల వ్యవసాయశాఖ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడారు.. త్వరలోనే వ్యవసాయశాఖ అధికారుల ఆదేశాల మేరకు నష్టపోయిన రైతుల జాబితాను తయారు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విదంగా వ్యవసాయశాఖ పనిచేస్తుందని తెలియజేశారు.

## మేము మాట ఇస్తే తప్పం

**- మంత్రి ఫరూక్**

**నంద్యాల సెప్టెంబరు 13, ప్రభాతవార్తప్రతినిధి**
ప్రజా జీవితములో ఏదైన మాట ఇస్తే దానికి కట్టుబడి ఉంటామని మాట ఇస్తే దానినిన ఎట్టి పరిస్థితులో వెనుక అడుగు వేసే ప్రసక్తి ఉండదని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. శుక్రవారము ప్రభుత్వం బాలికల జూనియర్ కాలేజి విద్యార్థిలక ఉ కంప్యుటర్లు అందించారు. నంద్యాల ప్రభుత్వం బాలికలు జూనియర్ కాలేజికి యన్‌యండి ఫరూక్ 20 రోజులు క్రితము కంప్యుటర్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగా అ హామీని నిలబెట్టుకున్నారు. అ మాట ప్రకారము ఉర్దూ అకాడమీ ద్వారా అ కాలేజికి ఐందు కంప్యుటర్లు శుక్రవారము సాయంత్రము అందించారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టి విద్యాబివృద్దికి కట్టుబడి ఉందని విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం కోసం ప్రభుత్వం అన్ని విదాల కృషి చేస్తుందని చెప్పారు. కాలేజి అబివృద్దికి తమ పూర్తి సహకరము ఉంటుందని హామీ ఇచ్చినీ కంప్యుటరు యుగముతో ప్రతి ఒక్కరు టెక్నాలజీని నేర్చుకోవాలని మంచి ఉద్దేశ్యంతో ఈ కంప్యుటర్లు విద్యార్థానీలు సదికవనియోగము చేసుకుని మెరుగైన విద్యను అభ్యసించాలని సూచించారు. అంతేకాకుండా మరికొన్ని కంప్యుటర్లు కాలేజికి అందచేయడానికి కూడా సిద్దంగా ఉన్నామని కూడా తెలిపారు.



# కల్లుకుంటలో..దారుణం..!

**: దళిత మహిళను విద్యుత్ స్తంభానికి కట్టేసి కొట్టిన బీసీ కులస్తులు...**
**: ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు యువకుడు తల్లి పై దాడి**
**: సభ్య సమాజం తలదించుకునేలా జరిగిన సంఘటనపై**
**: సర్వత్ర విమర్శలు...**
**: పోలీస్ స్టేషన్ ను ముట్టడించిన దళిత సంఘం నేతలు**



పెద్దకడబూరు సెప్టెంబర్ 13 దేశానికి స్వాతంత్రం 75 ఏళ్లు అయినా ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో అంటరానితనం బుసలు కొడుతుంది పైకి అంటరానితనం లేనట్లు పైకి కనపడిన దళితులను మాత్రం హీనంగా చూస్తున్నారు సాటి మనిషిని చూడకుండా దారుణంగా వ్యవహరిస్తున్నారు కుల అహంకారం వల్ల దళితులకు నేటికీ ఘోరమైన అవమానాలు జరుగుతున్నాయి ఓ దళిత యువకుడు బీసీ యువతను ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు అమ్మాయి తరపున వారు దళిత యువకుడు తల్లిని ఇంటి నుంచి ఈడుచుకెళ్ళి కరెంట్ స్తంభానికి కట్టేసి కొట్టిన సంఘటన పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది ఈ సంఘటనపై పెద్దకడబూరు మండల ఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాలు మేరకు మండల పరిధిలో కల్లుకుంట గ్రామానికి చెందిన హరిజన గోవిందమ్మ పెద్ద కుమారుడు ఫిబ్రవరి నెలలో అదే గ్రామానికి చెందిన చాకలి భూలక్ష్మి కూతురు చాకలి నాగలమ్మ ను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని అప్పటినుండి ఇరు కుటుంబాల మధ్య విభేదాలు ఉన్నాయన్నారు ఈరన్న అతని భార్యతో కలసి బెంగళూరులో ఉంటున్నాడన్నారు గోవిందమ్మ మాత్రము ఎమ్మిగనూరులో ఉంటూ అప్పుడప్పుడు కల్లుకుంటకు వస్తు పోతుండేదని గురువారం సాయంత్రం 6 గంటలకు మరోసారి గోవిందమ్మ ఆమె చిన్న కుమారుడు రాజుతో కల్లుకుంటకు వచ్చారు ఈ సమాచారం తెలుసుకున్న చాకలి భూలక్ష్మి కుటుంబ సభ్యులు చాకలి నరసమ్మ చాకలి హుస్సేనమ్మ చాకలి లక్ష్మి చాకలి రంగమ్మ చాకలి నాగరాజు చాకలి హుస్సేని చాకలి రాముడు చాకలి భీమరాజు చాకలి గుండమ్మ తదితరులు రాత్రి హరిజన గోవిందమ్మ ఇంటికి వచ్చి ఊర్లోకి నీవు ఎలా వస్తావని గోవిందమ్మను కులం పేరుతో దూషిస్తూ చాకలి గేరికి ఈడ్చి కెళ్ళి అక్కడ విద్యుత్ స్తంభానికి కట్టేసి దాడి చేశారన్నారు బాధితురాలు హరిజన గోవిందమ్మ ఫిర్యాదు మేరకు పైన తెలిపిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ నిరంజన్ రెడ్డి విలేకరులకు తెలిపారు జరిగిన సంఘటనపై కోసిగి సీఐ మంజునాథ్ పెద్దకడబూరు ఎస్సై నిరంజన్ రెడ్డిలో కల్లుకుకుంట గ్రామానికి వెళ్లి గ్రామస్తులతో మాట్లాడారు హరిజన గోవిందమ్మ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత సంఘం నాయకులు శుక్రవారం పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ ని ముట్టడించారు కల్లుకుంట లో జరిగిన దారుణం పై నిందితులపై కఠినమైన చర్యలు తీసుకొని శిక్షించాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని దళిత సంఘం నేతలు హెచ్చరించారు దళిత సంఘం నాయకులతో సిఐ మంజునాథ్ ఎస్సై నిరంజన్ రెడ్డిలో చర్చించి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బాధితురాలికి న్యాయం చేస్తామని దళిత సంఘం నేతలకు హామీ హామీ ఇచ్చారు



# వంద రోజుల లక్ష్యాలు సాధించాలి

**: ప్రతి వారం లక్ష్య సాధనపై సమీక్షిస్తాం - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**
జిల్లా అభివృద్ధికి సంబంధించి వంద రోజుల లక్ష్యాలను కచ్చితంగా సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వంద రోజులు లక్ష్యాల సాధనపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో వంద రోజుల లక్ష్యాలను ఎంతవరకు సాధించారో పూర్తి స్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద రోజుల లక్ష్య సాధనపై ప్రతి వారం మండల వారీగా సమీక్షిస్తామని, ఆ మేరకు జిల్లా అధికారులు ఆయా మండలాల్లో పురోగతిపై కచ్చితమైన విశ్లేషణతో సిద్ధంగా ఉండాలని సూచించారు.
వ్యవసాయ శాఖ సమీక్షలో భాగంగా సాయిల్ హెల్త్ కార్డులు, ఈ-పంట, సీసీఆర్ కార్డ్స్ జారీ కి సంబంధించి లక్ష్యాల సాధన లో మంచి పురోగతి చూపారని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని అభినందించారు.
వివిధ శాఖల సమీక్షలో భాగంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. తగినంత స్థలం ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో కూరగాయలు, ఆకుకూరల పెంపకంతో న్యూట్రి గార్డెన్స్, కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. వీటి ఏర్పాటు ద్వారా మధ్యాహ్న భోజనానికి కూరగాయలు, ఆకుకూరలను వినియోగించడంతో పాటు విద్యార్థులకు కూడా చెట్ల పెంపకంపై అవగాహన కలుగుతుందని సూచించారు.. సెరికల్చర్ కు సంబంధించి వంద రోజుల్లో లక్ష్యాల కేటాయింపు లో స్పష్టత లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..మత్స్య శాఖకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 3 ట్యాంకుల్లో విత్తన చేపపిల్లల పెంపకంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..పశు సంవర్ధక శాఖకు గోకులం షెడ్ల నిర్మాణానికి సంబంధించి త్వరితగతిన లబ్దిదారులను గుర్తించి, గ్రౌండ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పశ్చిమ ప్రాంతంలో వలసల నివారణకు వీలుగా జీవనోపాధుల కల్పనపై దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ అంశంలో మార్కెటింగ్, ఏపిఎంఐపి, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల అధికారులు కమిటీగా ఏర్పడి వలసలు ఉన్న మండలాల్లో తిరిగి ఏ విధంగా జీవనోపాధులను కల్పించగలమని గ్రామాల వారీగా ఒక కార్యాచరణ ప్రణాళికతో రావాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.
కేంద్ర ప్రభుత్వ నగర వన యోజన పథకం ద్వారా మునిసిపాలిటీ లో నగరవనం, నగరవాటికల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అటవీశాఖ అధికారిని ఆదేశించారు.. నగరవాటికల ఏర్పాటుకు ఒకటి నుండి ఐదు హెక్టార్ల భూమి అవసరం అవుతుందని, ప్రతి హెక్టేర్కు రూ.4 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులు వచ్చే అవకాశం ఉన్నందున మునిసిపాలిటీల్లో మంచి మంచి పార్కులు ఏర్పాటు చేసేందుకు సబ్ కలెక్టర్, ఆర్డీఓలు, మునిసిపల్ కమిషనర్లు మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు జగన్నాథ గట్టు, ఆదోని, ఎమ్మిగనూరులలో టిడ్కో ఇళ్ల వద్ద ఖాళీగా ఉన్న స్థలాల్లో నగరవాటికలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టిడ్కో ఎస్ ఈ, జిల్లా అటవీ శాఖ అధికారిని ఆదేశించారు.
విద్యా శాఖకు సంబంధించి పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తనిఖీలు ముమ్మరంగా చేయాలని, అన్ని పాఠశాలలో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్స్ ను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..వచ్చే నెల కూడా పెన్షన్ల పంపిణీలో జిల్లా ముందుండే విధంగా చర్యలు తీసుకోవాలని డి ఆర్ డి ఎ పిడి ని ఆదేశించారు. ఇసుక రీచ్ ల వద్ద సీసీటీవీలు, పోలీస్ పికెటింగ్, అన్ని శాఖల అధికారులతో పాటు ఇన్చార్జ్ అధికారి తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు..ఆర్డీవో ఇసుకరీచులను తరచుగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..
సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఇంఛార్జి డిఆర్‌ఓ చిరంజీవి,, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## ప్రధాని ప్రసంశలు పొందిన.. ప్యాపిలి యువకుడు

**ప్యాపిలి సెప్టెంబరు13ప్రభాతవార్త:** పారిస్‌లో జరిగిన పారా ఒలింపిక్స్‌లో పాల్గొని ప్రతిభను చాటిన క్రీడాకారులను దేశ ప్రధాని నరేంద్రమోడీ అభినందించి ప్రశంసించారు. పారా ఒలింపిక్స్‌లో ప్యాపిలికి చెందిన యువకుడు కొంగనపల్లి వెంకటనారాయణ పాల్గొని సత్తాను చాటారు. డీల్లీలోని ప్రధాని నివాసంలో పారా ఒలింపిక్స్‌లో పాల్గొన్న క్రీడాకారులు దేశప్రధాని నరేంద్రమోడీని కలిశారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ పారా ఒలింపిక్ క్రీడాకారులను పేరుపేరున పలకరించి అభినందించారు. ప్యాపిలికి చెందిన కొంగనపల్లి వెంకటనారాయణను ప్రధాని మోడీ అభినందించడంపై మండల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. పారా ఒలింపిక్ పోటిలలో పాల్గొన్న వెంకట నారాయణను పలువురు అభినందించారు.



# సామాజిక తనిఖీలో బట్ట బయలైన.. అవినీతి

**- ఏడాది పాటు కాంట్రాక్టర్ ఖాతాలో ఉపాధి నిధులు ..!**
**- భాద్యులైన అధికారులపై చర్యల్లేకుండానే రికవరితో సరి..!!**
**- డిడబ్ల్యుఎంఎ అమర్‌నాథ్‌రెడ్డిపై మండి పడుతున్న పాలక వర్గ సభ్యులు**
**- పొరపాటు జరిగింది..వాస్తవమే : ఎంపిడివో చంద్రశేఖర్**



**కోడుమూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**
కోడుమూరు మండలంలో గత ఏడాది ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధిహామి పథకం నిర్వహణ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీలో ఉన్నతాధికారుల సాక్షిగా అవినీతి బట్టబయలైంది. కూలీల పనులు, బిల్డింగ్స్ నిర్మాణాల్లో జరిగిన అవకతవకలకు పాల్పడిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోకుండానే రికవరితో సరిచేయడం గమనార్హం. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామి పథకం కింద కోడుమూరు మండలంలో గత 1.4.2023 నుంచి 31.12.2023 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం మొత్తం 640 పనులకు 12 కోట్ల55 లక్షల36వేల454 రూపాయలను విడుదల చేసింది. వీటిలో జాబ్ కార్డు పొందిన కూలలకు పనులు చేపట్టేందుకు 7 కోట్ల 11 లక్షల 23వేల 693 రూపాయలు, గ్రామ సచివాలయ నిర్మాణ పనులకు 5 కోట్ల 44 లక్షల, 12 వేల 761 రూపాయలను వ్యయం చేశారు. వీటిపై జరిగిన సామాజిక తనిఖీ కార్యక్రమానికి జిల్లా డిబ్ల్యుఎంఎ అమర్‌నాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ నిధులతో చేపట్టిన ఉపాధి నిర్వహణ పనుల్లో భారీగా అవినీతి జరిగిందని, ఆయా గ్రామాల నుంచి పంచాయితీ పాలక వర్గ సభ్యుల, స్థానిక సంస్థల ప్రతినిధులతో పాటు స్థానిక ప్రజా సంఘాల ప్రతినిధులంతా ఆరోపణలు చేస్తున్నారు. ఆయా గ్రామాలల్లో ఫీల్డు ఆఫీసర్ల చేతి వాటం వల్ల గ్రామాల్లో ఉండని వారికి జాబ్ కార్డులు అందించి ప్రతి నెల భారీ స్థాయిలో ఉపాధి నిధులు పక్కదారి పడుతున్నాయని కూడా ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై ఏనాడు కూడా వాటికి సంబంధించిన విచారణలు చేపట్టిన దాఖలాలు లేవని సర్వత్రావ్యక్తం వ్యక్తం అయ్యింది. అందుకే గత ఏడాది కూలీల పనుల నిర్వహణలో నేడు జరిగిన సామాజిక తనిఖీలో కేవలం 29వేల 903 రూపాయల మాత్రమే అవినీతి జరిగిందని స్థానిక ఎన్‌ఆర్‌జిఎస్ అధికారులు ఉన్నతాధికారలకు లెక్కలు చూపి చేతులు దులుపుకున్నారు. అదే విధంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో సచివాలయ నిర్మాణాలకు ప్రభుత్వం 44 లక్షల 63వేల రూపాయలతో గ్రామ సచివాలయ నిర్మాణాలు చేపట్టారు. ఈ నిధులతో పనుల నిర్మాణాలు పూర్తి చేశారు. బిల్డింగ్ నిర్మాణాలు చేపట్టిన వేండర్ ( కాంట్రాక్టర్) వీరన్నకు ప్రభుత్వం నుంచి చెల్లించాల్సి న బిల్లులను పూర్తి చేశారు. కాగా అదే వేండర్ వీరన్న పేరు మీద ఉన్న ఖాతాకు మరో సారి 5.12.2023న రూ. 6లక్షల36వేల 738లు జమ కావడం గమనార్హం. దాదాపు ఏడాది పాటు ఆ కాంట్రాక్టర్ ఖాతాల్లో డబల్ బిల్ ఎందుకు మళ్లించారు.. ఈ మళ్లింపుపై ఎవరెవ్వరికీ వాటాలు ఉన్నాయి ..? అనే వాటిపై విచారణ లేక పోవడం కొసమెరుపు. ఈ తప్పిదం సామాజిక తనిఖీలో బయట పొక్కిన వెంటనే ఆ సొమ్మును ఆ కాంట్రాక్టర్ నుంచి స్థానిక అధికారులు క్షణాల్లో ఉన్నతాధికారులకు చెల్లించి అక్కడి నుంచి వెళ్లిపోవడం శోచనీయం. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ నిధులను ఏడాది పాటు ప్రైవేట్ వ్యక్తుల ఖాతాలో జమ చేసిన వాటికి సంబంధించిన వాటిపై ఎలాంటి విచారణ జరుపుకుండా రికవరి చేసి చేతులు దులుపు కోవడంపై ఆయా గ్రామాల పంచాయితీల పాలక వర్గం సభ్యులు మండిపడు తున్నారు. ఈ అవినీతికి పాల్పడిన ఎంపిడివో, మండల ఇంజనీర్, గత ఏడాది ఇక్కడ పనిచేసిన ఉపాధి నిర్వహణాధికారిపైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని వారంతా డిమాండ్ చేస్తున్నారు.

**రెండవ సారి కాంట్రాక్టర్ ఖాతాలోకి బిల్లు జమకావడం వాస్తవమే :**
కోడుమూరు మండల పరిషత్ ఆవరణంలో చేపట్టిన గ్రామ సచివాలయ భవన నిర్మాణం పూర్తి అయి య్యంది. వీటికి సంబంధించిన బిల్లులను అంతా కాంట్రాక్టర్ వీరన్నకు జమ చేశాం. అయితే ఇదే ఖాతాకు రెండవ సారి కూడా 6లక్షల రూపాయలు జమకావడం వాస్తవమే అని కోడుమూరు ఎంపిడివో చంద్రశేఖర్ వివరణ ఇచ్చారు. ఏది ఏమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏటా కూలీల సంక్షేమానికి ఖర్చుచేస్తున్న ఉపాది నిధులను అధికారుల చేతి వాటం మూలంగా పక్క దారి పట్టుతున్నాయి. ఇలాంటి అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ఆశయం నీరుగార్చే వారిపై ఎప్పటికప్పుడు శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైన ఉంది.

## వినాయక చవితి ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుంది



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం వినాయక చవితి ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని శ్రీగణేష్ మహోత్సవ కేంద్ర సమితి నగర అధ్యక్షులు డా.మోక్షేశ్వరుడు అన్నారు. కర్నూలు పాత నగరంలోని రామాలయ శతాబ్ది బ్రహోత్సవాల్లో భాగంగా ప్రతినెల జరిగే నేటి ఉంజల సేవలో మోక్షేశ్వరుడు ముఖ్య అతిథిగా విచ్చేసి పలువిషయాలు తెలియజేశారు. నగరంలోని ప్రాచీన రామాలయాల్లో పేట శ్రీ రామాలయం ఒకటి. రెండవది శ్రీ రాంబోట్ల దేవాలయం ఈరెండు ఆలయాలను పునరుద్దరించుట ద్వారా కర్నూలు నగరవాసులకు చాల అవసరమని కూడ మోక్షేశ్వరుడు తెలిపారు. 1వ పట్టణ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని వివిధ పాఠశాలల నుండి వచ్చి వినాయకుడి చిత్రలేఖన, మట్టి వినాయకులను తయారుచేసే పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరిని అభినందిస్తు బహుమతులు అందజేశారు. మీనాక్షి సుందరేశ్వరస్వామి ఆలయం మాజీ అర్చకులు కీ.శే.కట్ట సుబ్రమణ్యశర్మ సంస్మరణతో బహుమతి ప్రధానం వారి శ్రీమతి సరస్వతీ చేశారు. భగవంతుడైన శ్రీరామచంద్రుడు, సీతమ్మవారు ఇద్దరు శుక్లనవమితిది నాడే జన్మించారని అసందర్భంగా ఇద్దరికి ఉంజల సేవ కార్యక్రమాన్నినిర్వహించామని ఇది ప్రతినెల నిర్వహిస్తామని కర్నూలు రామాలయం అర్చకులు మాళిగి హనుమేష్ ఆచార్యులు తెలిపారు. ఈ ఆలయంలో బ్రహోత్సవాలు ప్రారంభమై వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పునర్వైభవంగా ఆలయాన్ని తీర్చిదిద్దే పలు కార్యక్రమాలు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అఖిలభారత కరివేణ నిత్యాన్నదాన సత్రం నిర్వాహకులు ప్రతినెల భక్తులందరికి అన్నదాన ప్రసాద సేవ చేస్తు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రాఘవేంద్ర ప్రసాద్, ఎల్కూరు ద్వారకనాథ్, వేదవ్యాసమూర్తి భానుప్రకాష్ మాణిక్యరెడ్డి, కళ్యాణి, విఠల్‌రావు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**బనగానపల్లె, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడివో ఎస్.నాగరాజుకు, ఎంఈవో ఆఫీస్ నందు సీఆర్పీ టీచర్స్ ప్రసాద్, సుధాకర్‌లకు టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సి.హెచ్.శివశంకరుడు, ఎంపీహెచ్ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు ఆల్బెండజోల్ మాత్రలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో నాగరాజు, డాక్టర్ శివశంకరుడులు మాట్లాడుతూ మండలంలో 19,500 మంది సంవత్సరం నుండి 19సంవత్సరాలలోపు గలవారు ఉన్నారన్నారు. కావునా ప్రతి పిల్లవాడికి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలని వారు తెలిపారు. సెప్టెంబర్ 17వ తేది మంగళవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ స్కూళ్లల్లో సంవత్సరం నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికి అందజేయడం జరుగుతుందన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు సంవత్సరం నుండి 2 సంవత్సరాలలోపు పిల్లలకు అర్ధమాత్ర మరియు 3 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు పూర్తి మాత్ర ఒకటి భోజనాంతరం నమిలి మింగి నీరు తీసుకోవాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పి.అయ్యమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ రమేష్, ఏఎన్ఎం నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## రైతు పంట నమోదు చేయించుకోవాలి

– ఏవో సుబ్బారెడ్డి



**బనగానపల్లె, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** మండలంలోని రైతులు సాగుచేసుకుంటున్న పంటలను వెంటనే నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి శుక్రవారం సూచించారు. పంట నమోదు ప్రక్రియ గడువు ముగుస్తున్నందును పంట నమోదు చేయించుకోని రైతులు త్వరగా వారి ఆధార్ కార్డు, పొలం పాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలను తీసుకుని రైతు సేవ కేంద్రంలో నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. పంట నమోదు చేయించుకున్న వారు తమ ఆధార్ కార్డు తీసుకుని వచ్చి వేలిముద్రవేసి ఈకేవైసీ ప్రక్రియ కూడా పూర్తి చేసుకోవాల్సిందిగా ఆయన తెలియజేశారు. ఈ రెండు ప్రక్రియలు పూర్తి చేసుకుంటేనే పంట కొనుగోలు(మద్దతు ధర), క్రాప్ ఇన్సురెన్స్, పంట నష్టపరిహారం వర్తిస్తుందనిఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఓబులేసు, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## బంగారు చైన్ కమ్మలు చోరీకి పాల్పడిన దొంగ అరెస్ట్

**బనగానపల్లె, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్నటువంటి సప్తగిరి లాడ్జి ఓనర్ పై దాడి చేసి బంగారు చైన్, జత కమ్మలు దొంగిలించిన దొంగను బనగానపల్లె పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు బనగానపల్లె అర్బన్ సీఐ కృష్ణయ్య యాదవ్ తెలిపారు. శుక్రవారం సీఐ కృష్ణయ్య యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సెప్టెంబర్ 6వ తేదిన అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన దానమయ్య అనే వ్యక్తి బనగానపల్లె ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా సప్తగిరి లాడ్జి నడుపుతూ లాడ్జి పక్కన రూమ్‌లో ఒంటరిగా నివాసముంటున్న ఎర్రగోళ్ల పార్వతమ్మ అనే వృద్ధ మహిళను సుమారు ఉదయం 6 గంటల సమయంలో లాడ్జి నందు ఒంటరిగా ఉండడం గమనించి పార్వతమ్మ పై దాడిచేసి బంగారు చైన్, జత కమ్మలు బలవంతంగా గుంజుకుని మోటర్ సైకిల్ పారిపోయినట్లు సీఐ తెలిపారు. అవుకు రోడ్డులోని రాఘవేంద్ర రైస్‌మిల్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా అప్పుడే దొంగతనానికి పాల్పడిన దొంగ బంగారు చైన్ అమ్ముదామని వస్తుండగా పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు అతన్ని పట్టుకుని విచారించగా దొంగతనం అతనే చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుండి బంగారు చైన్, రూ.1000 నగదు, మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. ఈ మేరకు దొంగను పట్టుకొని బంగారు ఆభరణాలు రికవరీకి కృషిచేసిన పీసీలు సుబ్బరామకృష్ణ, జనార్దన్, ప్రదీప్, ప్రసాద్, నాగన్నలకు రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆర్.వి.సుబ్బయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం

– లయన్స్‌క్లబ్, అవోపా, వామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యులు



**ఆదోనిటౌన్, సెప్టెంబర్13, ప్రభాతవార్త;** ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ స్కూల్‌లో విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు నిర్వహించారు. సెప్టెంబర్ 2వ శనివారం ప్రతి సంవత్సరం ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవంగా జరుపుకుంటామని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్, ప్రసాదరావు తెలిపారు. కింద పడినప్పుడు దెబ్బలు తగలడం, ఎముకలు విరుగుట, ప్రమాదవశాత్తు కాలడం, మూర్ఛ, ముక్కులోంచి రక్తంకారడం, వాయి, వడదెబ్బ తగలడం తదితర ప్రమాదాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ప్రతిఒక్కరూ ప్రథమ చికిత్స గురించి తెలుసుకోవాలని, ప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసేందుకు ముందుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్‌గుప్తా, కోశాధికారి శంకరమ్మ, సభ్యులు వనపరాజు, మల్లికార్జునగౌడ్, అవోపా నుంచి వెంకటేశ్వర్లు, రఘు, హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి పార్టీకి చేసిన సేవలు మరువలేనివి



**పాములపాడు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆయన మరణం పార్టీకి తీరని లోటని మాజీ వైస్ ఎంపీపీ సీనియర్ నాయకులు జగన్నాథరావు పేర్కొన్నారు. మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి మాజీ వైస్ ఎంపీపీ జగన్నాథరావు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా మండల కార్యదర్శి డి సామన్న, ఎస్ బాలయ్య, ఎస్ఆర్ రమణ, ఆబ్రహంలు మాట్లాడుతూ 1974లో జవహర్‌లాల్ యూనివర్సిటిలో విద్యార్థి ఉద్యమంలో ఆయన చేరారు. ఆ తర్వాత 1975లో సీతారం ఏచూరి సిపిఎంలో చేరారు. ఆయన చేపట్టిన రాజకీయ కార్యకలాపాల కారణంగా ఏమర్జెన్సీ సమయంలో అరెస్టు అయ్యారు. 1988లో పార్టీ 12వ మహాసభలో కేంద్ర కమిటీకి ఎన్నికైన ఆయన చివరి వరకు కొనసాగారు. 2015లో పార్టీ ఇరగటావ మహాసభలో సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏచూరి చివరి వరకు అదే పదవిలో కొనసాగారు. మూడు దశాబ్దాలుకు పైగా కేంద్ర పార్టీ నాయకత్వం బృందంలో భాగంగా ప్రతిసారి పలు అంశాలపై పార్టీ రాజకీయ వైఖరులను రూపొందించడంలో ముఖ్య భూమిక పోషించారని వారన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఆర్ పురుశోత్తమ్, రజక సంఘం నాయకులు రామకృష్ణ, ఫకృద్దీన్, అంకన్న, నాగరాజు, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నందవరం శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం



**బనగానపల్లె, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు పల్లకి సేవ మహోత్సవం నిర్వహించారు. శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారికి శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు వేకువజామునే అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ఆలయ ప్రాంగణంలో వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం సహస్ర దీపాలంకరణసేవతో పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. అమ్మవారి పల్లకిసేవలో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, సమీప గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## 17 నుండి గ్రామాలల్లో స్వచ్ఛత హీ సేవా

– ప్రత్యేకాధికారుల నియామకం

**నంద్యాల టెక్కె, 13 సెప్టెంబరు, ప్రభాతవార్త:** నంద్యాల మండల పరిధిలోని 17గ్రామాల్లో సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 2వ తేది వరకు స్వచ్ఛతా హీ సేవా -2024ను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుగుణ శ్రీ తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమానికి గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు ఆమె తెలిపారు. పోలూరు గ్రామ ప్రత్యేకాధికారిగా ఎంఈఓ బ్రహ్మం, మునగాల గ్రామ ప్రత్యేకాధికారిగా ఆరోగ్యమ్మ, రాయమాల్పురంకు పీఆర్ ఏఈ శివశంకర్, పులిమద్దికి ఎంఈఓ-2 శివరాం ప్రసాద్, చాపిరేవులకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎన్.మురళీకృష్ణ నాయక్, పాండురంగాపురంకు వెటర్నరీ డాక్టర్ మల్లేశ్వరి, పుసులూరుకు వ్యవసాయశాఖ ఏఓ ప్రసాదరావు, బ్రాహ్మణపల్లెకు హౌసింగ్ ఏఈ రాజా రఘువర్మ, మిట్నాలకు హార్టికల్చర్ అధికారి శ్రీధర్, గుంతనాలకు వెలుగు ఏపీఎం ఎంసీ.గుర్రప్ప, కానాల, అయ్యలూరుకు ఈఓఆర్‌డీ కె.వెంకటేశ్వరరావు, పెద్దకొట్టాలకు వెటర్నరీ వైద్యులు బి.శ్రీనివాసరెడ్డి, బిల్లలాపురంకు ఐసీడీఎస్ అధికారిణి పి.విజయలక్ష్మి, భీమవరంకు ఏపీఓ ఎస్.శ్రీకళతో పాటు చాబోలు, కొత్తపల్లెకు తనతోపాటు ఎంపీపీ శెట్టి ప్రభాకర్‌ను నియమించినట్లు సంబంధిత అధికారులు కేటాయించిన షెడ్యూల్ మేరకు కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని ఎంపీడీఓ తెలిపారు.

## ఆత్మకూరు అర్బన్ సిఐ ఓబులేసును మర్యాదపూర్వకంగా అభినందనలు

: ఆకుల సలాం ఆధ్వర్యంలో గౌరవంగా కృతజ్ఞతలు



**ఆత్మకూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** పోలీసుశాఖలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సాదారణ బదిలీలో భాగంగా ఆత్మకూరు అర్బన్ సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఓబులేసును రియల్‌ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాం శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో పూలపుష్పంతో ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల సలాంబాష మాట్లాడుతూ శాంతి భద్రతలతో పాటు సమాజంలో ప్రజలకు రక్షణ కల్పించేది పోలీసుశాఖనే అని గుర్తు చేశారు. పోలీసుశాఖలో ఎంతో మంది అధికారులు గౌరవంగా తమ విధి నిర్వహణ కొనసాగిస్తూ ప్రజలతో కలిసిమెలసి ఫ్రేండ్లి పోలీసులుగా ముందుకు వెల్లడం జరుగుతుందని అన్నారు. ఏవైన ప్రజా సమస్యలుంటే తక్షణమే గుర్తుకు వచ్చేది పోలీసుశాఖనే అని వివరించారు. ప్రజల కోసం తమ కుటుంబాలను దూరం చేసుకోని ప్రజా శ్రేయోస్సు కోసం పాటుపడుతున్న పోలీసుశాఖకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో డీఎస్పీ రామాంజి నాయక్ బాధ్యతలు చేపట్టిన తర్వాత సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక శక్తులకు కొమ్ముకాసే వారికి భయం మొదలైందని వివరించారు. శాంతి భద్రతాలను అదుపులో పెట్టి ప్రజా శ్రేయోస్సు కోసం పాటుపడుతున్న డీఎస్పీ సేవలకు రియల్‌ఎస్టేట్ వ్యాపారుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు రసూల్, వికేసి నూర్, సిరాజ్, పైజుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెల్దుర్తిలో విద్యుత్ అంతరాయం

**వెల్దుర్తి, సెప్టెంబర్13, ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలో ఈనెల14న శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వెల్దుర్తి పట్టణంలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా హైవే రోడ్డు మినహా పట్టణంలో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

## ఆత్మీయ కలయిలకు ఉత్సవాలు కేంద్ర బిందువుగా నిలుస్తాయి



**కౌతాళంరూరల్, సెప్టెంబర్13, ప్రభాతవార్త;** హిందువుల ఐక్యతకు, ఆత్మీయ కలయిలకు ఇలాంటి ఉత్సవాలు ఉత్సాహాన్ని ఇస్తూ అందరినీ ఒక ఆటివైపు తీసుకురావడంలో కేంద్ర బిందువుగా నిలుస్తాయని కౌతాళం మండల గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ అధ్యక్షులు దాట్ల సుబ్బరాజు, గౌరవాధ్యక్షులు మారుతిమోహన్ అన్నారు. శుక్రవారం ఉత్సవాలు విజయవంతం జరగడానికి కమిటీప్రధాన పాత్ర పోషించిన అన్నిశాఖల అధికారులుకు కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. పోలీసుశాఖ, విద్యుత్‌శాఖ, సీఐ అశోక్‌కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్‌కు, రెవెన్యూశాఖ, మండల పరిషత్, పంచాయతీరాజ్ తదితర శాఖలఅధికారులకు మిఠాయిలను పంచి పెట్టి సత్కరించారు. అందరి సహకారంతో గణేష్ ఉత్సవాలు విజయవంతమయ్యాయని చెప్పారు. ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు చౌదరిబసవరాజు, రాఘవేంద్రశెట్టి, గురురాజగౌడ, కురువ వీరేష్, గిరి, విజయ్‌కుమార్, కుమార్, చంద్రశేఖర , మహేష , తాయన్న, సంకబేరి రామాంజనేయలు, మంజునాథ్, వెంకటేష్, రామచంద్ర, మరియు హిందు బంధువులు పాల్గొన్నారు.

## ఆదోనిలో ఆకట్టుకున్న అష్టావధాన కార్యక్రమం

– ఘనంగా నిర్వహించిన అష్టావధాన కార్యక్రమం



**ఆదోనిలీగల్, సెప్టెంబర్13, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ పాఠశాలలో విశ్రాంత తహసీల్దార్ షేకా్షలి ఆధ్వర్యంలో శుక్రవారం అష్టావధాన కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ హుసేనప్ప సన్మాన కర్తగా వ్యవమరించారు. ముఖ్య అతిథిగా అవధాని డాక్టర్ గంగుల నాగరాజు ప్రసంగించారు. విద్యార్థులు, ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వృక్షకులుగా వెంకటేశ్వరయాదవ్, నల్లారెడ్డి, సిద్ధార్థ, సవ్వప్పగారి ఈరన్న, సద్దాంహుసేన్, నాగజ్యోతి, నిర్మల, సక్కెర, భాస్కర్‌లు వ్యవమరించారు. వీరు అడిగిన ప్రశ్నలకు అవధాని చక్కని సమాధానాలు చెప్పి సభకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెక్క విరిగిన పావురం అనే పుస్తకం సవ్వప్పగారి ఈరన్న రచించిన ఆ పుస్తకాన్ని సభ పెద్దలు ఆవిష్కరించారు. ఈ పుస్తకంలోని విషయాలు సమాజంలో జరిగే రుగ్మతలను చక్కగా వివరించారని సభ పెద్దలు తెలిపారు. మన తెలుగు సాహితీ ప్రక్రియలో ఎన్నో గొప్ప అంశాలు ఉన్నాయని, వాటి వల్ల నైతికత పెంపొందించుకున్నామని, సామాజిక స్పృహ కలుగుతుందని కవులకు కళాకారులకు ప్రభుత్వం కళాపోషకులు ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. అష్టావధాన కార్యక్రమాలు ఇలాంటివి ఎన్నో జరగాలని పౌరాణిక సాంఘిక నాటకాలు కూడా ఆయా సందర్భాల్లో వేయాలని తోలుబొమ్మలాటలు, చెక్క భజనలు వంటివి కూడా ప్రదర్శన చేయాలన్నారు. మన సంస్కృతి స్వరరదాయాలు అప్పుడే నిలుస్తాయని వారు పేర్కొన్నారు. కవులకు కళాకారులకు పాఠశాల కరస్పాండెంట్ హుసేనప్ప ఘనంగా సత్కరించారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



**కొత్తపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆత్మకూరు రూరల్ సిఐ రమేష్ కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఆయన శుక్రవారం మండలంలోని గువ్వలకుంట్ల, జీ వీరాపురం గ్రామాల్లో కొత్తపల్లి ఎస్ఐ కేశవ ఆధ్వర్యంలో గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. పోలీస్ సేవలు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో జీవనం సాగించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటుసారా విక్రేతలు అరెస్టు

**కొత్తపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** నాటుసారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కొత్తపల్లి ఎస్ఐ కేశవ తెలిపారు. రాబడిన సమాచారం మేరకు ఆత్మకూరు మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన సంతోష్, రవి అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై నాటుసారాను తరలిస్తుండగా బావాపురం సమీపంలో దాడిచేసి వారిని అదుపులోకి తీసుకొని 30 లీటర్ల నాటుసారా స్వాదీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్13, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గందోదకం, పుష్పోదకం, విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## వరద బాధితుల్లకు అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు



**కౌతాళంరూరల్, సెప్టెంబర్13, ప్రభాతవార్త;** విజయవాడ వరద బాధితుల కోసం రెండు రోజులుగా విరాళాలు, నిత్యావసర సరుకులను అందించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కౌతాళం మండల టీడీపీ అధ్యక్షులు చూడి ఉలిగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు విరాళాల ద్వారా వచ్చిన రూ.11,03,141 నగదును సీఎం రిలీఫ్ ఫండ్‌కు పంపుతున్నట్లు చెప్పారు. మండలంలోని వ్యాపారస్తులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు తదితరులు తమవంతుగా విరాళాలు అందించారన్నారు. వారి సేవలు మరువలేనివన్నారు. కష్ట సమయాల్లో ప్రతిఒక్కరూ సాటి మనిషిగా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నా జీవితంలో మరిచిపోలేని రోజు అని చెప్పారు.



# గౌడ్ వర్సెస్ ఎమ్మెల్యే జయరామ్ వర్గ విబేధాలు.. భగ్గుమన్నాయి



- నియోజకవర్గం పై పెత్తనం నీదా నాదా సై అంటున్న ఇద్దరు నేతలు
- అధిష్ఠానానికి తలనొప్పిగా మారిన ఆలూరు ఇన్‌చార్జ్ నియామకం
- ప్రశాంతంగా ఉన్న ఆలూరు నియోజకవర్గంలో ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న టీడీపీ కార్యకర్తల ఆందోళన
- అధిష్ఠానం చొరవ తీసుకుని ఇన్‌చార్జ్ ఎవరో త్వరగా నిర్ణయించాలంటూ టీడీపీ శ్రేణుల ఆందోళన



**ఆలూరు రూరల్, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గంలో గుంతకల్ ఎమ్మెల్యే ఆలూరులోనే ఉంటూ ఇక్కడే తన రాజకీయాలు చేస్తా అంటూ పెత్తనం చెలాయిస్తున్నట్లు ఉంది. గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ తీరు ఆలూరు నియోజకవర్గం బాధ్యతలు చూస్తున్న వీరభద్ర గౌడ్‌తోపాటు టీడీపీ నాయకులు, శ్రేణులకు మింగుడుపడడంలేదు. గత మూడు రోజుల క్రితం దేవరగట్టు (శ్రీ మాలమల్లేశ్వరస్వామి) హుండీ లెక్కింపు కార్యక్రమానికి నాకు ఎలాంటి ఇంటిమేషన్ ఇవ్వకుండా నా నియోజకవర్గంలో పెత్తనం చేయడం కరెక్ట్ కాదంటూ ఆయన ఆందోళన చెందారు. ఇకపోతే ప్రతి విషయం గుమ్మనూరు జయరామ్ జోక్యం చేసుకోవడం ఇక్కడ తమ పెత్తనం సాగాలంటూ బహిరంగంగానే చెబుతుండడంతో టీడీపీలో వర్గ విబేధాలు తారస్థాయికి చేరాయి. కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను రద్దు చేసినప్పటికి గత ప్రభుత్వంలో ఆయన మంత్రిగా పనిచేసినప్పుడు తన తమ్ముడైనటువంటి గట్టు చైర్మన్‌గా శ్రీనివాసులును నియమించారు. దేవరగట్టులో ఎమ్మెల్యే జయరామ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెలాఖరుకెల్లా ఆరు మండలాల్లో ఉన్నటువంటి ఎంపిటిసిలు, జెడ్పీటిసిలు, ఎంపిపిలు టీడీపీలోకి రావడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే అక్టోబర్‌లో నిర్వహించే బన్నీ ఉత్సవాలు తమ ఆధీనంలో జరుగుతాయని గుమ్మనూరు సోదరులు చెప్పడంతో మరో వివాదానికి కారణమైంది. 2024 సాధారణ ఎన్నికల్లో గుమ్మనూరుకు అనంతపురం జిల్లా గుంతకల్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం రావడంతో అక్కడ పోటీ చేసి గెలుపొందారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన వీరభద్ర గౌడ్ ఆలూరు టీడీపీ అంతా ఆయనే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. గతనెల ఆయన సమక్షంలో దేవరగట్టు టెంకాయల వేలం, పార్కింగ్ వేలాలు సైతం జరిగాయి. అయిన గుమ్మనూరు జయరామ్ తన సోదరులతో దేవరగట్టు ఆలయానికి రావడం వీరభద్ర గౌడ్ వర్గానికి ఆగ్రహం తెప్పించింది. పార్టీ అధిష్ఠానం ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్‌గా ఎవరిని ప్రకటించలేదని అధిష్ఠానం ఎవరి పేరు ప్రకటించిన వారికే దేవరగట్టు పగ్గాలు అప్పగిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ మీడియా సమక్షంలో చెప్పడంతో వివాదాం మరింత ముదిరింది. టీడీపీ వ్యవహారాలన్ని తానే చూసుకుంటున్నప్పటికి తన నియోజకవర్గంలో వారి పెత్తనమేంటి అంటూ వీరభద్రగౌడ్ ప్రశ్నిస్తున్నారు. గుమ్మనూరు జయరామ్ గుంతకల్ ఎమ్మెల్యేగా అక్కడి వ్యవహారాలు చూసుకోకుండా ఆలూరు నియోజకవర్గంలో రాజకీయాలు చేయడం అన్నింట్లో జోక్యం చేసుకుంటూ పెత్తనం చేయడం కొందరు టీడీపీ నాయకులకు మరియు వీరభద్ర గౌడ్‌కు ఆగ్రహం తెప్పిస్తుంది. అలాగే అక్టోబర్ 12న ఆలూరు నియోజకవర్గం హోళగుంద మండలం మాలమల్లేశ్వరస్వామి బన్నీ ఉత్సవం ప్రశాంతంగా జరగాలని దేవరగట్టు పై ఎలాంటి రాజకీయం లేకుండా చూడాలని హోళగుంద మండల ప్రజలు అలాగే ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి జిల్లా ఎస్పీ, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పాఠశాలకు హైదరాబాద్ వాసి దాతృత్వం



**మంత్రాలయం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు హైదరాబాద్ వాసి ఆర్‌వి కన్‌స్ట్రక్షన్ ్స అధినేత పి.రాజశేఖర్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పాఠశాలకు సుమారు రూ.25,000 విలువగల వస్తువులను పాఠశాల సిబ్బందికి విరాళంగా అందజేశారు. తెలుగు ఉపాధ్యాయుడు రామన్న అభ్యర్థన మేరకు పాఠశాలలో డ్రిల్‌మార్చ్ నిర్వహించడానికి ఒక మ్యూజికల్ డ్రమ్ము విధ్యార్థులకుక్రీడాదుస్తులను అందజేశారు. గతంలోకూడా రాజశేఖర్ పాఠశాలకు రూ.15,000 విలువగల దుస్తులను అందించిన సంగతి పాఠకులకు తెలిసిందే. దాత రాజశేఖర్‌ను పాఠశాల సిబ్బంది పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం హంపయ్య, పిఈటి బసవరాజు, నరసింహరాజు, విఠోబారావు, గోపాల్, చంద్రశేఖర్, రామన్న, భూషణం తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం



**వగరూరు(మంత్రాలయం), సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వగరూరు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి క్రీడాపోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ కురువ లింగారెడ్డి, టిడిపి నాయకులు గోపాల్ ఆధ్వర్యంలో రిబ్బన్ కత్తిరించి ప్రారంభం చేశారు. ఈ క్రీడాపోటీల్లో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బాస్కెట్‌బాల్ తదితర పోటీలు జరుగుతున్నట్లు హెచ్‌ఎం ప్రసాద్ తెలిపారు. మండలస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరచిన క్రీడాకారులను జిల్లాస్థాయికి పంపుతున్నట్లు తెలియజేశారు. క్రీడాకారులకు అన్నిరకాల వసతులు కల్పిస్తున్నామన్నారు. కాబట్టి క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో క్రీడల్లో పాల్గొని ఉన్నతంగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగప్ప. ఎస్‌ఎంసి ఛైర్మెన్ దండుశేఖర్, వీరారెడ్డి, వీరేష్ పిఈటిలు రాజశేఖర్, రవీంద్ర, బసవరాజు, నరసింహులు, ఆనందు, నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర టెలికం సలహా కమిటీ సభ్యులుగా కురవ రమేష్ నియామకం



**పాములపాడు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాములపాడుకు చెందిన కురువ రమేష్ కేంద్ర టెలికం సలహా కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి నియామక ప త్రాన్ని కురువ రమేష్‌కు అందజేశారు. నంద్యాల పార్లమెంటు పరిధిలో 5 మందిని టెలికం సంస్థకు సలహా కమిటీ సభ్యులుగా నియమించేందుకు కృషిచేసిన నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరికి కృతజ్ఞతలు తెలిపారు. పాములపాడుకు చెందిన కురువ రమేష్ మండలంలో టిడిపి యువ నాయకునిగా మంచి గుర్తింపు పొందారు. నిరంతరం అందరికి అందుబాటులో ఉంటూ మాజీ ఎమె ్మల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి అనుచరునిగా గుర్తింపు పొంది వారి ఆధ్వర్యంలో టెలికం సలహా కమిటీ సభ్యునిగా నియమితులయినందుకు వారికి రుణపడి ఉంటానని స్పష్టం చేశారు.

## వరద బాధితులకు విరాళాలు సేకరణ



**మంత్రాలయం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాలపల్లి, వగరూరు గ్రామాల్లో విజయవాడ వరద బాధితును ఆదుకునే నిమిత్తం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం విరాళాలు సేకరించారు. టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు మాలపల్లి గ్రామానికి చెందిన చావడి వెంకటేష్, మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య అదేవిధంగా వగరూరు గ్రామానికి చెందిన గోపాల్, పవన్ కుమార్, లింగప్ప ఆధ్వర్యంలో ఈ విరాళాలు సేకరించారు. గ్రామంలోని ప్రతిఇంటికి తిరుగుతూ విరాళాలు సేకరించారు. ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం కోసం ఈ విరాళాలు సేకరిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మయ్య, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

## చింతలాయిపల్లెలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన సీఐ



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతలాయిపల్లె గ్రామంలో గురువారం టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో సీఐ ఎం.రమేష్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 4గంటలకు స్పెషల్ పార్టీ పోలీసులు మరియు కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్ సిబ్బందితో కలిసి చింతలాయిపల్లె గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్‌బాబు మాట్లాడుతూ గ్రామంలో ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగిస్తే అటువంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారి పై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల ప్రజలు ఘర్షణలకు దూరంగా ఉండి కలిసిమెలసి ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని వ్యక్తిగత కక్షలకు, ఘర్షణలకు దూరంగా ఉండాలని అలా కాదని గొడవలకు పాల్పడి జైలుపాలై కోర్టుల చుట్టు తిరగాల్సి వస్తుందని దీనిని దృష్టిలో పెట్టుకుని శాంతియుతంగా జీవించాలని ఆయన హితవు పలికారు.

## గుండెపోటుతో శ్రీమఠం సెక్యూరిటీ ఆఫీసర్ మృతి

**మంత్రాలయం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవే ంద్రస్వామి మఠంలో సెక్యూరిటీ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.వెంకటేష్ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. యధావిధిగా విధుల్లో వెంకటేష్‌కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అప్పటికే వెంకటేష్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. సూపర్‌వైజర్ మృతిపట్ల పీఠాధిపతి శ్రీసుబుదేంద్రతీర్థులు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఆటవీ భూములపై.. విచారణ



**కొత్తపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** మండలంలోని ఆటవీభూములపై ఆత్మకూరు ఆటవీశాఖ రేంజ్ అధికారి పట్టాభి, డిప్యూటి తహశీల్దార్ పెద ్దన్నలు విచారణ చేపట్టారు. శుక్రవారం గువ్వలకుంట్ల, ఎదురుపాడు గ్రామాల సమీపంలోని ఆటవీభూములను పరిశీలించారు. గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన కొంతమంది రైతులు తమ భూములు 2011లో ఆటవీశాఖకు అప్పగించామని, మా భూములు మాకే కావాలని హైకోర్టులో పిటిషన్ వేయడంతో వారి అదేశాల మేరకు విచారణ చేపట్టామని వివరించారు. విచారించిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆటవీశాఖ, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అనాథాశ్రమంలో ప్రదీప్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**కాచాపురం(మంత్రాలయం), సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాచాపురంలో గ్రామంలోఉన్న జ్యోతి ఆశ్రమంలో వైసిపి యువజన నాయకులువై. ప్రదీప్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వైసిపి నాయకులు మైత్రి జగన్నాథ్, రాజు ఆధ్వర ్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. లివింగ్ మినిస్ట్రీస్ ఫౌండర్ సామేలు అయ ్యగారి అధ్యక్షతన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనాథ పిల్లలమధ్య కేక్ కట్‌చేసి, స్వీట్లుపంచి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వైసిపి నాయకులు జగన్నాథ్ రూ.5000, రాజు రూ.1000 ఆశ్రమ నిరా ్వహకురాలు ముత్తులక్ష్మికి విరాళంగా ఇచ్చారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ప్రదీప్‌రెడ్డి మరెన్నో జరుపుకోవాలని అందరూ అకాక్షించారు. ప్రదీప్‌రెడ్డికి భగవంతుడు ఆయురారోగ్యాలు మెండుగా ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష్, పెద్ద చందావళి, గుంటప్ప తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మరణం ప్రజలకు తీరని లోటు : సిపిఎం



**కొత్తపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** సిపిఎం పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి కా మ్రేడ్ సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకే కాక యావత్ భారతదేశ కార్మిక, కర్షక, పీడిత ప్రజలకు తీరనిలోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యేసురత్నం, మండల నాయకులు ఎన్ స్వాములు అన్నారు. శుక్రవారం శివపురం గ్రామం ఎస్సీ కాలనీలో సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు పక్కీరయ్య, వి చిన్నయ్యలు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యేసురత్నం, మండల కార్యదర్శి ఎన్ స్వాములు మాట్లాడుతూ ఉన్నత కుటుంబంలో పుట్టిన సీతారం ఏచూరి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషిచేశారు. విద్యార్థి దశలోనే ఉద్యమాల్లోకి వచ్చి జెఎన్‌వి అధ్యక్షుడుగా పార్ల మెంటు సభ్యుడుగా, సిపిఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై నికరమైన పోరాటలు నిర్వహించిన పోరాట యోధుడు అన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా దళిత, గిరిజనుల మైనార్టీల సంక్షేమం కోసం పార్లమెంటులో గళం విప్పడమే కాక 2జి స్పెక్ట్రం కుంభకోణాన్ని బయటపెట్టిన ఉత్తమ పార్లమెంటరీయన్ అన్నారు. ఆయన మరణం సిపిఎం పార్టీ శ్రేణుల అభిమానులకే కాక యావత్ దేశ ప్రజలకు కార్మిక, కర్షక, దళిత, గిరిజన, మైనార్టీ ప్రజలకు తీరని సీతారామ ఏచూరి ఆశయాలను సాధించడానికి సిపిఎం పార్టీ శ్రేణులు, అభిమానులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జి దాసు, దానమయ్య, రాజేష్, ప్రేమ్, హనుమంతు, రంగస్వామి, కమలమ్మ, ఉశేనమ్మ, మాణిక్యమ్మ, శేషమ్మ, నారాయణ, నాయక్, జయమ్మ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ఏమ్మేల్య్ బుడ్డా



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్13, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను శుక్రవారంనాడు శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్య్ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి శ్రీశైల మల్లన్న దర్శనార్ధమై ఆలయం వద్దకు చేరుకున్నారు. వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామి అమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండితులు ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.

## ఎయిడ్స్‌పై మీకు తెలుసా అవగాహన..



**కోసిగి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త**

ఆదోని ఆర్డీప్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ పై మీకు తెలుసా అనే కార్యక్రమంగురించి అవగాహన సదస్సు ను నిర్వహించారు.. ఇందుకు సంబందించి ప్రాజెక్టు మేనేజర్ మాలిక్ ఎయిడ్స్ పై అవగాహనకల్పించారు.. హెచ్‌ఐవి అంటే ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది.. ఎలా వ్యాపిస్తుంది అనే అంశంపై విద్యార్థులకు అవగాహనకల్పించడం జరిగింది.. ఒకవేళ ఎయిడ్స్ వ్యాధి సోకితే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షతచూపరాదని సూచించారు.. ముఖ్యంగా ఈ వ్యాధిగ్రస్తుల పట్ల చిన్నచూపు చూడకుండా సమాజంలో కలిసిమెలిసి జీవించేలావారి పట్ల ప్రేమ కలిగి ఉండాలన్నారు.. హెచ్‌ఐవికి క్షయవ్యాధికి ఎలాంటి సంబంధం లేదన్నారు.. ఒకవేళ ఎవరికైనా ఎయిడ్స్ వ్యాధి సంక్రమించినట్లు తెలిస్తే వారికి ఏలాంటి మందులు తీసుకోవాలో తెలియజేస్తూ టోల్‌ఫ్రీ నంబర్ 1097 గురించివిద్యార్థులకు తెలియజేసి వారికి ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో లక్ష్మిదేవి, హెల్త్ ఎంపిహెచ్‌ఈవోశ్రీనివాసులు, రాముడు, యల్లప్ప, కళాశాల ప్రిన్సిపల్, ఆర్డీప్ సిబ్బంది ఎఎన్‌ఎం అనిత, ఓఆర్‌డబ్ల్యూ మద్రి రంగన్న, వెంకటేశ్, తులసీ, ఓఆర్‌డబ్ల్యూ కవిత, తదితరులు పాల్గొన్నారు..

## మండల స్కూల్‌గేమ్స్‌ఫెడరేషన్ సర్వసభ్యసమావేశం



**పగిడ్యాల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త**

స్థానిక జెడ్పీపాఠశాలలో శుక్రవారం మండల స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సమావేశంలో స్కూల్‌గేమ్స్ ఆధ్వర్యంలో ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగ, బ్యాడ్మింటన్ వివిధక్రీడాంశాల్లో టోర్నమెంట్, క్రీడాకారుల ఎంపిక చేయడం జరుగుతుందనీ మండల కార్యదర్శి టి.కృష్ణ తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారులు పి.సుభాన్, మురళీమోహన్‌రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు, శ్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి, శ్రీధర్‌కుమార్, వెంకటేష్, మండలలోని ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ఆటలు నిర్వహించేందుకు పిక్చర్ వేయడం జరిగిందనీ మండల కార్యదర్శి టి.కృష్ణ తెలిపారు.

## వాహనదారులకు నాణ్యమైన సేవలను అందిస్తాం

**ప్యాపిలి సెప్టెంబరు13ప్రభాతవార్త:** వాహనదారులకు నాణ్యమైన సేవలను అందిస్తామని టివిఎస్ షోరూం యజమాని శ్రవంత్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంకు సమీపంలో ఏర్పాటు చేసిన టివిఎస్ షోరూంను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ షోరూంలో టివిఎస్ కంపెనీకి చెందిన ద్విచక్రవాహనాలు లభిస్తాయని తెలిపారు. వాహనాలు కోనుగోలు దారులకు అవసరమైన రుణసౌకర్యం కలదని పేర్కొన్నారు. పట్టణ, మండల ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా షోరూంను ఏర్పాటు చేసి సరికొత్త మోడల్ వావానాలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. షోరూంలో వాహనదారులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాలలో జోరుగా.. నకిలీ వాటరు బాటిల్స్ అమ్మకాలు..!?

## : చోద్యం చూస్తున్న క్వాలీటీ కంట్రోల్ అదికారులు




**నంద్యాల, సెప్టెంబరు 13, ప్రభాతవార్తప్రతినిధి:**
నంద్యాల పట్టణంలో ఇటీవల కాలంలో అన్ని రంగాలో నకిలీలు తయారు చేయడము విక్రయాలు చేయడముతో పేరుగాంచింది. నిన్నమొన్నటి వరకు నకిలీ విత్తనాలలకు,నకిలీ క్రిమిసంహారిక మందులకు నిఫేద మందులకు, అలాగే నకిలీ మాత్రలుకు విక్రయించడములో మేటిగా నిలిచేది కాని ఇటీవల కాలంలో చివరికు వాటర్‌బాటిల్స్‌ను కూడా నకిలీలను తయారు చేస్తున్నానే దానికి ఇక్కడున్న ఖ బాటిల్పు నిదర్శణము సహజంగా ఈ కంపెనీ బాటిల్సకు ఇంగ్లీసు అక్షరాలుచాలా ఖచ్చితంగా పొందుపరచి ఉంటారు. కాని ఇక్కడ బిసలరీ బాటిల్స్ నాల్గు రకాలుగా ఇంగ్లీసు అక్షరాలు కలిగిన బాటిల్సు దర్శనము ఇన్నాయి.అందులో టిక్ మార్కు వేసిన బాటిల్ మాత్రమే అ కంపెనీకి చెందినదిగా గుర్తు పెట్టాము మిగతా మూడు బాటిల్స్‌ను నకిలీవిగా గుర్తించారు. అసలు ఈనకిలు బాటిల్స్ ఎక్కడ నుండి వచ్చాయి అక్కడే తయారు చేస్తున్నారా లేక కంపెనీనే వీటిని ఇలా తయారు చేస్తుందా?దాని పేరుతో డ్యూప్ బాటిల్స్‌ను నంద్యాల తయారు చేస్తున్నారి అనేది క్వాల్టీకంట్రోల్ బోర్డు గుర్తించాల్సిన అవసరము ఎంతైన ఉంది. వినియోగదారులు తస్మా జాగ్రత్త వాటరు బాటిల్ కొంటున్నారా, కాస్త ముందు వెనుక చూసిన అలాగే ఇంగ్లీసు అక్షరాల తేడాను చూసి మరీ కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

# వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్13, ప్రభాతవార్త**
లోక కల్యాణం కొసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ_ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.



# ఇంచార్జ్జి వీసీ అక్రమాలపై.. యుజిసికి ఫిర్యాదు

**: భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో ఢీల్లీ వెళ్లిన బృందం**



**కర్నూలు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**
రాయలసీమ విశ్వవిద్యాలయం నందు ఎన్ టి కె నాయక్ చేసిన అవినీతి అక్రమాలపై భీమ్ ఆర్మీ రాష్ట్ర కన్వీనర్ యస్. విజయ భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యూఢిల్లీలో యుజిసి కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ గా కొనసాగుతున్న అవినీతి అక్రమార్కుడు ఎన్ టి కె నాయక్ రాయలసీమ విశ్వవిద్యాలయం నందు ఒక కోటి నలభై లక్షల రూపాయలు అవినీతి అక్రమాలు చేశాడని మరియు ఆయనపై విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ ఆధారాలు అదేవిధంగా గత సంవత్సరం 24.01.2023న జరిగిన పాలక మండలి తీర్మానాలలో క్రైమ్ నంబర్ 5985/విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్/డి2/2018 తేది.08-08-2019 విజిలెన్స్ కేసు లో ఎన్ టి కె నాయక్ పై ఛార్జీ షీట్ దాఖలు చేయాలని అప్పటి పాలకమండలి తీర్మానిస్తే ఆ తీర్మానాలను అమలు చేయనివ్వకుండా వైకాపా ప్రభుత్వ అండదండలతో అడ్డుకున్నాడు. అలాగే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ మరియు సిబిసిఐడి ఆయన చేసిన అవినీతి అక్రమాలను విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చితే అప్పట్లో ఉన్నత విద్యాశాఖ మండలి ఎన్ టి కె నాయక్ పై కఠిన చర్యలు తీసుకుంటూ ఎటువంటి అధికారిక,పరిపాలన మరియు ఆర్థిక పరమైన శాఖలలో పదవులుకు అర్హుడు కాదని,అలాగే సర్వీసు రికార్డులో కూడా రెండు ఇంక్రిమెంట్లు కోత విధిస్తూ వేటువేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యుజిసి అధికారులు స్పందిస్తూ విచారణకు ఆదేశించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.మురళీకృష్ణ, సుంకన్న తదితరులు పాల్గన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**
జాబ్ మేళాను నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నైపుణ్యం అభివృద్ధి మరియు శిక్షణ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఉద్యోగ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ శాఖ వారి ఆధ్వర్యంలో సెప్టెంబరు 20వ తేదిన కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ కళాశాలలో జాబ్ మేళాను ఏర్పాటు చేయనున్నారని, ఇందులో వివిధ రకాలైన 06 ప్రైవేటు కంపెనీలలో ఉన్న 500 ఖాళీలను భర్తీ చేయనున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. సదరు జాబ్ మేళాలో పాల్గొనాలనుకునే యువతి, యువకులు 18 సంవత్సరముల నుండి 35 సంవత్సరముల లోపు ఉండడంతో పాటు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ మరియు పీజీ చదివిన వారు జాబ్ మేళాలో ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు, అందుకు గాను ముందుగా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో ఇంఛార్జి డిఆర్ఓ చిరంజీవి, సిపిఓ హిమ ప్రభాకర రాజు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష, ఉపాధి కల్పన అధికారి దీప్తి, నైపుణ్య అభివృద్ధి శిక్షణా అధికారి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరద భాదితులకు పది వేల రూపాయలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్13, ప్రభాతవార్త**
విజయవాడ వరద బాదితుల సహాయార్థం శ్రీశైలం తేదేపా ఎస్సి నాయకుడు దారవేముల శ్రీనివాస్ తమ కుమార్తెలు కస్తూరిబా, షరి మ్మల,జెస్సికాలతో కలిసి శుక్రవారంనాడు శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్య బుడ్డారాజశేఖర్‌రెడ్డి కి రూ.10,000/-ల చెక్కును విరాళంగా అందజేసారు.వరదల కారణంగా అల్లాడుతున్న ప్రజలకు తమ వంతు సహాయార్థం అందజేసి దాతృత్వం చాటుకోవడం జరిగింది.ఏమ్మెల్యకు ఈ విరాళంను అందజేసి మానవత్వంను చాటకున్నారు.



# వరద బాధితులకు జగన్ రూ.10లు కూడా సాయం చేయలేదు : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**
విజయవాడ ప్రాంతంలో వరద బాధితులకు మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి రూ.10లు కూడా సాయం చేయక పోవడమేగాక శవ రాజకీయం చేస్తున్నాడని నందికొ ట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ సమీపంలో శుక్రవారం మెప్మా అర్బన్ మార్కెట్‌ను ఎమ్మెల్యే జయసూర్య ప్రారంభించారు. ఉమ్మడి రాష్ట్రంలోని మహిళలు స్వశక్తితో ఎదగాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పొదుపు మహిళలను గతంలో ప్రోత్సహించారన్నారు. నాటి ప్రోత్సాహంతోనే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. మొదటి నుంచి తెలుగుదేశం హయాంలోనే మహిళలు ఆర్థికంగా నిలదొక్కు కుంటున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో పొదుపు మహిళలకు ఎలాంటి ప్రోత్సాహం లభించలేదన్నారు. ప్రస్తుతం తెదేపా హయాంలో మహిళలకు రుణాలు ఇవ్వడమేగాక, వారు చేసే వ్యాపారాలకు సబ్సిడీలను కూడా అందజేసి వారిని ప్రోత్సహిస్తామన్నారు. విజయవాడ వరదల విషయానికి వస్తే అనుకోని విపత్తు వల్ల బుడమేరు వాగు ఉధృతికి విజయవాడ అతలా కుతలం అయ్యిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు 75 యేళ్ల వయస్సులో కూడా యువకుడిలా వరద ప్రాంతాల్లో పర్యటించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడంతో ప్రాణ నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకున్నారు. సీఎం అదేశాలతో తాను కూడా విజయవాడలోని 59వ వార్డులో పర్యటించి సహాయక చర్యలు చేపట్టామన్నారు. ఎక్కడో ఏసి గదిలో కూర్చు ంటే జగన్మోహన్‌రెడ్డికి ప్రజల సమస్యలు తెలియవ న్నారు. ఇప్పటికైనా శవ రాజకీయాలకు జగన్మోహన్‌రెడ్డి చరమగీతం పాడాలన్నారు. హత్యలు, దాడులు చేసిన వారిని పరామర్శించేందుకు వెళ్తున్న మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డికి వరద ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న కష్టాలు చూసేందుకు సమయం లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బేబీ, మెప్మా అధికారిణి శాంతకుమారి, తెదేపా నాయకులు పలుచాని మహేశ్వరరెడ్డి, జాకీర్‌హుస్సేన్, మండ్లెం రామిరెడ్డి, భాస్కరరెడ్డి, ముర్తుజావలి తదితరులు పాల్గొన్నారు.



# అర్టిసి బస్సు డీ వ్యక్తి మృతి



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 13,ప్రభాతవార్త**
పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయ సమీపములో అర్టిసి బస్సు వ్యక్తిని డీ కొట్టడముతో బస్సు టయరుకి ంద పడివ్యక్తి మృతి చెందిన సంఘటన మద్యహ్నము చోటు చేసుకుంది. వివరాలోకి వెల్లితే ప్రొదుటూరు డిపోకు చెందిన 359 నెంబరు గల అర్టిసి బస్సు కర్నూలకు వెళ్లుతుండగా కోవెలకుంట్ల పాండురంగ స్వామి మలుపు వద్ద రోడ్డు దాటుతున్న గుర్రప్ప(45)అనే వ్యక్తిని డీ కొట్టడము జరిగింది. దీనితో అయన బస్సు వెనుక టయరు కింద పడి అక్కడిక్కడే మృతి చెందాడు ఇతనికి బార్య ఇద్దరు కుమారులున్నారు. ఇతను అమదాల గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఇతను కోవెలకుంట్ల కూలీ పని చేయడానిక వచ్చి తిరిగి ఇంటికి వెళ్లుతుండగా ప్రమాదము జరిగి మృతి చెందాడు. కోవెలకుంట్ల యస్ఐ మల్లికార్జునరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అంటు వ్యాదులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి



**నంద్యాల, సెప్టెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి**
అదిక వర్షాల వల్ల అంటు వ్యాదులు ప్రబలే ప్రమాదం ఉందని అలాగే సీజనల వ్యాదులు కూడా ప్రభలుతున్నాయని వాటిని పట్టిష్టమైన చర్యలు తీసుకోవాలని అయా ప్రాదమిక అరోగ్యకేంద్రాల సూపరువైజర్లకు డియంహెచ్ఓ వెంకటరమణ అదేశించారు. శుక్రవారము డియంహెచ్ఓ కార్యాలయంలో అన్ని ప్రాదమిక అరోగ్యకేంద్రాలకు సంబందించిన సూపరువైజర్లతో డియంహెచ్ఓ సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ అదిక వర్షాలు కురిసినందుకు జిల్లా వ్యాప్తంగా అంటువ్యాదులు ప్రభలే అవకాశము మెండుగా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతము వైరల్ జ్వరాలు కూడా సంభవించాలయని చెప్పారు. వాటితో పాటు అతిసారా, విరేచనాలు కలిగే ప్రమాదము ఉందని చెప్పారకు వాటిపై అయా సూపరువైజర్లు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.ఎక్కడైన అంటు వ్యాదులు ప్రభలితే వెంటనే అయా ప్రాదమిక కేంద్రాలకు వెల్లాని చెప్పారు. అలాగే అరోగ్య సిబ్బంది కూడా సమచారము జిల్లా కేంద్రానిక చేరవేయాలని చెప్పారు. డిపియంయు సున్నిత మాట్లాడుతూ గర్బణీ స్త్రా నమోదు మన జిల్లా చాలా పూర్‌గా ఉందని చెప్పారు. వాటిని నమోదు చేయడముతో చాలా వెనుక పడ్డామని చెప్పారు. అలాగే ఈ నెల 17వ తేదిన జరుగబోవు డివార్మింగ్ డే కార్యక్రమము విజయవంతము చేయాలని కోరారు.

# డిగ్రీలో తప్పటడుగు వేస్తే జీవితమంతా అందకారమే-బిసి రాజారెడ్డి




**కోవెలకుంట్ల, సెప్టెంబరు 13,ప్రభాతవార్త**
విద్యార్థి దశలో డిగ్రీ ఒక మలుపు అక్కడ తప్పటడుగు వేస్తే ఇక అతనికి జీవితమంతా అందకారమే అవుతుందని బనగానపల్లె మాజీ సర్పంచు బిసి రాజారెడ్డి అన్నారు. శుక్రవారము కోవెలకుంట్ల బొమ్మడాల ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో ప్రెషర్స్ డే కార్యక్రమము నిర్వహించారు. ఇందులో బిసి రాజారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్బముగా ఏర్పాటు చేసిన సమావేశమంలో అయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల జీవితాల్లో ఇంటరు డిగ్రీ కీలకమన్నారు. అ సమయంలో వారు తప్పటడుగులు వేస్తే ఇక జీతాతాంతము ఎంతో బాదను అనుభవించాల్సివస్తుందని చెప్పారు. మీరు ఈ సమయంలో మంచి అడుగు వేస్తే మీకు అంతా అనందమయము అవుతుందని చెప్పారు.

# మిడుతూరులో పోషణ మహోత్సవాలు



**మిడుతూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన మిడుతూరులోని మోడల్ పాఠశాలలో పోషణ మహోత్సవ కార్యం క్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి గ్రామంలో 11 మంది సభ్యులతో చైల్డ్ మ్యారేజీ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాల్యవివాహాలు నిరోధించడం, బాల్యవివాహాల వల్ల చిన్న వయస్సులో తల్లులు కావడం వల్ల ఆరబోయే అనారోగ్య సమస్యలు, శిశు మరణాల గురించి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా న్యూట్రిషన్, తాగునీరు, శానిటేషన్‌పై క్విజ్ ఏర్పాటు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసరమని, దీనివల్ల అంటువ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. మంచి పోషకాహారం, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు తీసుకుంటూ ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుజాత, ప్రిన్సిపాల్ సలీం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు వరలక్ష్మి, రేణుక, ఎంఈఓ ఫెజున్నీసా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఐదు ఫిర్యాదు బాక్స్‌ల ఏర్పాటు

**సూపరింటెండెంట్ డా.సి.ప్రభాకర్‌రెడ్డి**




**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పలు విభాగాలైన న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్ క్యాజువాలిటి మరియు గైనిక్, పీడియాట్రిక్, సుశ్రుత భవన్, సూపర్ స్పెషాలిటి వార్డులలో ఐదు చోట్ల ఫిర్యాదుల బాక్సులను పెట్టమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్‌రెడ్డి అదేశించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ఏవరైనా డబ్బులు అడిగినా, నిర్లక్ష్యంగా వ్యవహారించినా డ్యూటిలో ఉన్నవారిపై చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. ఆసుపత్రిలోని పేషెంట్లకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చిన వాటిని ఇమ్మిడియట్‌గా పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫిర్యాదుల కోసం సపరేట్ టీం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు

# అందరం కలిసి బిఎస్ఎన్ఎల్‌ను అభివృద్ధి చేసుకుందాం

**- బిఎస్ఎన్ఎల్ సమస్యలు నా దృష్టికి తీసుకురండి**
**- కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
భారత ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బిఎస్ఎన్ఎల్ భవన్ కార్యాలయాన్ని శుక్రవారం ఎంపీ బస్తిపాటి నాగరాజు సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి ప్రతి ఒక ఉద్యోగి పాటుపడాలని సూచించారు మరియు ఏ సమస్యలు ఉన్నా తనను సంప్రదించాలని కోరారు. పార్లమెంటు సమావేశాల్లో చర్చించి అభివృద్ధి తన వంతు సహాయం చేస్తానని చెప్పారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారత ప్రభుత్వ టెలికాం సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ పట్టణ ప్రాంతాలతో పాటు మారుమూల గ్రామాలకు కొండ ప్రాంతాలకు కూడ టెలికాం సర్వీసులను విస్తరిస్తు సుస్థిర సమాజ అభివృద్ధి భాగస్వామ్యంగా ఉంది. సర్వత్రా బిఎస్ఎన్ఎల్ వైఫై రోమింగ్ సేవలు బిఎస్ఎన్ఎల్ ఎఫ్‌టిటిహెచ్ నెట్‌వర్కు ద్వారా సర్వత్రా రోమింగ్ వైఫై సేవలు బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజరు జి రమేష్ భారత ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బిఎస్ఎన్ఎల్ కొత్త సర్వీసును ప్రారంభించిందని కర్నూలు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజరు జి రమేష్ తెలిపారు.

**అంతరాయం లేని ఇంటర్నెట్ కనెక్టివిటీ:** రిజిస్ట్రేషన్ చేసుకున్న సర్వత్రా బిఎస్ఎన్ఎల్ వైఫై యూజర్లు ఇంటి నుండి బయటకు వచ్చాక రోమింగ్‌లో ఉన్నప్పుడు కూడ ఆప్రాంతంలో సర్వత్రా బిఎస్ఎన్ఎల్ వైఫై హాట్‌స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వేరొక కస్టమర్ నుండి హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలను ఎటువంటి అనుమతి అవసరం లేకుండా పొందవచు ్చ. కర్నూలు జిల్లా వ్యాప్తంగా 4జి సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం "ఆత్మ నిర్భర భారత్" అడుగులకు అనుగుణంగా దేశీయంగా అభివృద్ధిచేసిన సాంకేతికతతో ఈ సేవలను తీసుకువస్తున్నామని తెలిపారు. ప్రముఖ ఐటి కంపెనీ టిసిఎస్, ప్రభుత్వ రంగ పరిశోధన సంస్థ సి-డాట్ కలిసి దేశీయ 4జి టెక్నాలజిని అభివృద్ధి చేశాయి 4జి సేవలు త్వరలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈకార్య క్రమంలో డిప్యూటి జనరల్ మేనేజర్ కె రాజేశ్వర్‌రావు, ఐఎఫ్ఏ డి శ్రీలత, ఏజిఎం అపరేషన్ పి శ్రీనివాసరావు, ఏజిఎం అడ్మిన్ వి శ్రీనునాయక్, ఏజిఎం దోన్ జి నారాయణస్వామి, ఏజిఎం మొబైల్ ఇన్స్టాలేషన్ ఎన్ చంద్రశేఖర్, ఏజిఎం ట్రాన్స్‌మిషన్ జివి మురళీ కృష్ణ, ఏజిఎం ప్లానింగ్ జివి జాన్సన్, సబ్ డివిజనల్ ఇంజనీర్స్,అసోసియేషన్,యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ గణపతిని దర్శించుకున్న నగరూరు

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర, బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గొందిపల్లి మాలతీలు పాత్రికేయ గణపతిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం మండపం ప్రాంగణంలో మొక్కలు నాటారు. నగరూరు రాఘవేంద్రుని కమిటీ నిర్వాహకులు సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో గణేష్ మహోత్సవ నిర్వాహకులు, భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓ విద్యార్థి.. చదువుకో.. గమ్యాని చేరుకో.. పోస్టర్ విడుదల

**: ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరణ**
**: నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం, మిడ్తూరు ఎస్ఐఓబులేసు హాజరు**
**: ప్రగతిశీల విద్యార్థి సమైఖ్య జిల్లా కార్యదర్శి డక్క కుమార్**



**ఆత్మకూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:**
ఓ విద్యార్థి చదువుకో.. త్వరగా గమ్యాని చేరుకో అంటూ ప్రగతిశీల విద్యార్థి సమైఖ్య జిల్లా కార్యదర్శి డక్క కుమార్ ఆధ్వర్యంలో వాల్ పోస్టరులను శుక్రవారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ అధికారి రామాంజి నాయక్, నందికొట్కూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం, మిడ్తూరు ఎస్ఐ ఓబులేసుల చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డక్క కుమార్ మాట్లాడుతూ ప్రగతిశీల విద్యార్థి సమైఖ్య రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాని చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థి, విద్యార్థినీలలో చైతన్య కలిగించి చదువు వైపు అడుగులు వేసి చెడు అలవాట్లకు దూరంగా ఉండే విదంగా ఈ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. మత్తు పదార్థాలు వాడద్దు భవిష్యత్ ముద్దు అంటూ విద్యార్థి ప్రేమ, ఆన్‌లైన్ సోషల్ మీడియా చాటింగ్‌లతో మోస పోవద్దు, విద్యార్థులకు చట్టాలపై అవగాహన, ర్యాగింగ్ వద్దుఅనే పలు సామాజిక అంశాలపై రూపొందిం చడం జరిగిందన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలకు సహకరించిన డిఎస్పీ రామాంజి నాయక్, నందికొట్కూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం, మిడ్తూరు ఎస్ఐ ఓబులేసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్తి సమైఖ్య నాయకులు రాజా, కృష్ణ, రాము, తదితరులు పాల్గొన్నారు.

